పరిగిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

కులకచర్ల మండలం పీరంపల్లిలో ...

ధారూరు మండలం తరిగోపుల గ్రామంలో...

కాసానికి అన్ని వర్గాల మద్దతు

- ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం
- బడుగుల గొంతుక జ్ఞానేశ్వర్..
- కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మవద్దని పిలుపు

పరిగి, మే 3: చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తున్నదని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం శుక్రవారం పరిగిలోని బహార్‌పేట్ ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు వర్గాల గొంతుకగా నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ చట్టసభలలో అడుగు పెట్టాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటు న్నారని చెప్పారు. ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ బీసీ వర్గానికి చెందిన నాయకుడికి పార్టీ టికెట్ ఇవ్వడం ద్వారా మంచి నిర్ణయం తీసుకుందనే భావం వ్యక్తం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పాలన లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, అయిదు నెలల కాంగ్రెస్ పాల నలో అన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించడం ద్వారా తెలంగాణ గొంతు కను ఢిల్లీలో వినిపించే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు వారాల రవీంద్ర, బొంబాయి నాగేశ్వర్, ఎదిరె కృష్ణ, వెంకటేశ్, కో-ఆప్షన్ సభ్యుడు ముకుంద శేఖర్, నాయకులు తాహెర్‌అలీ పాల్గొన్నారు.

దోమ : కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వ ర్‌ను గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. శుక్రవారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, గొట్లచెల్కతండా, ఖమ్మం నాచారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానే శ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. కాంగ్రెస్, బీజే పీల మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని తెలిపారు. పార్లమెంటులో తెలంగాన గొంతుక వినిపించాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో యువ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల కార్యక ర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మధుకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బూచన్‌పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పథకాలను వివరించారు. కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును మరిచిపోయారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

ధారూరు: బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజా రిటీతో గెలుపించుకునేందుకు మండల నాయకులు మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయ కులు వేణుగోపాల్ రెడ్డి, రాములు, కావలి అంజయ్య, వెంకటయ్య, వెంకట్ రాంరెడ్డి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల : మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్యగౌడ్, బీఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం, కాంగారి బాలు, బీఆర్ఎస్ నాయ కుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పీరంపల్లిలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు ఆధ్వర్యంలో, తిర్మలాపూర్‌లో గ్రామ బీఆర్ఎస్ నాయకులు రాములు ఆధ్వర్యంలో, చాపలగూడెంలో మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య ఆధ్వర్యంలో, ముజాహిద్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్య క్షుడు సారా శ్రీనివాస్, నాయకులు పెంటయ్య, మల్లేశం, శేఖర్ గ్రామస్తులతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు.



దోమ మండలం గొట్లచెల్కతండాలో ..

మర్పల్లి మండల బూచన్‌పల్లిలో..

ధారూరు మండలం తరిగోపుల గ్రామంలో...



కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో

హామీలు నెరవేర్చకుండా ఓట్లు అడగడం సిగ్గుచేటు

- ఎమ్మెల్యే కాలె యాదయ్య

నవాబుపేట, మే 3 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి న వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రజ లను మోసం చేసి ఓట్లు అడ గడం సిగ్గుచేటని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్ర వారం నవాబుపేట మండల పరి ధిలోని గుబ్బెడు ఫతేపూర్, గం గాడ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్ని కల ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కల్యాణలక్ష్మి పథకానికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని ఇప్పటివరకు అమలు చేయడం లేదని వాపోయారు. ఒక్క బస్సు సౌకర్యం మాత్రమే ఆడపిల్లలకు కల్పించి అబద్ధపు మాటలను ఆడుతున్నారన్నారు. రూ.500కే ఉచిత గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఇస్తామన్న రూ.2500 తదితర వాటిని అమలు చేయకుండా ఎన్నికల్లో మళ్లీ ఓట్లు అడుగడానికి వస్తున్న నాయకులను నిలదీయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమ మండలం ఖమ్మంనాచారంలో..

కులకచర్ల మండల కేంద్రంలో..

కులకచర్ల మండలం తిర్మలాపూర్ గ్రామంలో ..

తక్కువ ధరకు ప్లాట్లంటూ...

రూ. 12.35 కోట్ల మోసం

సిటీబ్యూరో, మే 3 (నమస్తే తెలంగాణ): నకిలీ డాక్యుమెంట్లతో మార్కెట్ రేట్‌కంటే తక్కువ ధరకే ప్లాట్లు ఇస్తామంటూ నమ్మించి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన దంపతులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ శ్వేత కథనం ప్రకారం.. వీబీజే క్యాప్ స్టోన్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వాహకులైన కందుల వెంకట ప్రసాద్ గుప్తా, ఆయన భార్య కందుల అనురాధ గుప్తా కలిసి కాప్రా పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీలో తమ ప్లాట్లు ఉన్నాయని, వాటిని మార్కెట్ రేటు కంటే తక్కువ ధరకు విక్రయిస్తున్నామంటూ నమ్మించి, నకిలీ పత్రాలతో అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు చేసి పలువురి నుంచి రూ. 12.35 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేశారు. వెంకటప్రసాద్‌పై గతంలోనే సీసీఎస్, ఫిలింనగర్, సరూర్‌నగర్, ఏపీ సీఐడీ, రాజమహేంద్రవరం ఠాణాలలో కేసులు ఉన్నాయి. కాగా, మార్చి నెలలో సైనిక్‌పురికి చెందిన బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి నిందితులైన ప్రసాద్ దంపతులను అరెస్టు చేశారు.

బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

కొలతల ప్రకారం వేతనం పొందండి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్

కొడంగల్, మే 3 : ఉపాధి హామీ పథకంలో నిర్ణయించిన కొలతల ప్రకారం పనులు నిర్వ హించి పూర్తి వేతనాన్ని పొందాలని ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండలంలోని అప్పాయిపల్లిలో ఉపాధిహామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను ఎంపీడీవో ఉషశ్రీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ఎండ తీవ్రతలు అధి కంగా ఉన్నాయని, పనుల నిర్వహణకు ఉదయం త్వరగా వచ్చి మధ్యాహ్నం 12గంటల్లోపు పనులు ముగించుకొని ఇండ్లకు వెళ్లేలా చూసుకోవాలని సూచించారు. సూచించిన కొలతల మేరకు పనులు నిర్వహించి రూ.300 కూలి అందుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో రాములు, టెక్నికల్ అసిస్టెంట్ మహేశ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో నకిలీ డాక్టర్ అరెస్ట్

సిటీబ్యూరో, మే 3 (నమస్తే తెలంగాణ): వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల నగరంలో నకిలీ వైద్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు గత కొన్ని రోజులుగా జరుపుతున్న దాడుల్లో ఈ నకిలీ వైద్యుల లీలలు వరుసగా బయట పడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా.. సికింద్రాబాద్‌లో ఒక నకిలీ ఎంబీబీఎస్ వైద్యుడిని డీసీఏ అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డీసీఏ) డైరెక్టర్ జనరల్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం... పుల్లగుర్ల వెంకటేశ్వర్ రెడ్డి ఎంబీబీఎస్ వైద్యుడి అవతారమెత్తాడు. సికింద్రాబాద్‌లో 'వాయు క్లినిక్' పేరుతో ఒక క్లినిక్‌ను నిర్వహించడమే కాకుండా.. జనాలకు ఏమాత్రం అనుమానం రాకుండా నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్, నకిలీ రబ్బురు స్టాంప్, నకిలీ ప్రిస్క్రిప్షన్ బుక్ వంటి వాటిని యథేచ్ఛగా వినియోగిస్తూ రోగులకు చికిత్సతో పాటు ఔషధాలను కూడా ఇస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు శుక్రవారం వాయు క్లినిక్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో సదరు వైద్యుడు ఎంబీబీఎస్ చదవలేదని, అతడు నకిలీ వైద్యుడని అధికారుల విచారణలో తేలింది. అర్హత లేకుండా రోగులకు చికిత్స చేస్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యుడైన వెంకటేశ్వర్ రెడ్డిపై డీసీఏ అధికారులు తుకారామ్‌గేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నకిలీ డాక్టర్‌పై 419, 420 సెక్షన్‌ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.1.60ల క్షల విలువజేసే 44రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు

బొంపల్లి వరి కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న డీటీ సుగుణమ్మ

దోమ, మే 3 : రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడితే నిర్వాహకులు, సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లయ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ సుగుణమ్మ హెచ్చరించారు. మండల పరిధిలోని బొంపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోళ్ల సురేశ్, నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 21.71 కోట్ల నగదు సీజ్

సిటీబ్యూరో, మే 3, (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 21.71 కోట్ల నగదును ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్ తెలిపారు. రూ.16.66 కోట్ల విలువజేసే ఇతర వస్తువులు, 26,516.565 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 270 మందిపై కేసులు నమోదు చేసి, 267 మందిని అరెస్ట్ చేసినట్లు కమిషనర్ తెలిపారు. తాజాగా, గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.10.31 లక్షల నగదు, రూ.2.84 కోట్ల విలువైన వస్తువులను పట్టుకొని సీజ్ చేసినట్లు చెప్పారు.

తలపై ఇనుపరాడ్‌తో కొట్టి.. హత్య

శేరిలింగంపల్లి, మే 3: తలపై ఇనుపరాడ్‌తో మోది ఓ వ్యక్తిని దారుణంగా హత్యచేసిన ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొండాపూర్ వైట్‌ఫీల్డ్ కాలనీలో నివాసముండే శ్రీనివాస్(54) తన కుమారుడు కేశవ్ వినయ్‌తో కలిసి గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో సీఎస్ డిలైట్ ఇన్ పేరుతో హోటల్ నిర్వహిస్తున్నాడు. హోటల్ వెనుకాల ఉన్న ఓ ఇంట్లో గదిని అద్దెకు తీసుకొని, ఆ గదిని స్టోర్‌రూమ్‌గా వాడుతున్నాడు. ఈ స్టోర్‌రూమ్‌కు వెళ్లే దారి విషయంలో పక్కనే ఉంటున్న ఇంటి యజమాని మహేందర్(35)తో గతేడాది శ్రీనివాస్‌కు గొడవ జరిగింది. ఈ విషయమై బస్తీ పెద్దల మధ్య పంచాయితీ పెట్టగా.. మహేందర్ తీరును బస్తీ పెద్దలు తప్పు పట్టారు. దీంతో స్థానికుల ముందు తన పరువు పోయిందని భావించిన మహేందర్.. శ్రీనివాస్‌పై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం శ్రీనివాస్ తన హోటల్‌ని సోఫాలో కూర్చుని ఉండగా, కుమారుడు కేశవ్ కౌంటర్ వద్ద ఉన్నాడు. చేతిలో ఇనుప రాడ్‌తో అక్కడికి వచ్చిన మహేందర్ ఒక్కసారిగా శ్రీనివాస్‌పై తీవ్రస్థాయిలో దాడికి పాల్పడ్డాడు. శ్రీనివాస్ కుమారుడు కేశవ్‌తో పాటు హోటల్ సిబ్బంది మహేందర్‌ను అడ్డుకుని, తీవ్రగాయాలకు గురైన శ్రీనివాస్‌ను గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ రాత్రి 12 గంటల సమయంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు కేసు నమోదుచేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.

బీఏ, బీఎస్సీ పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏ, బీఎస్సీ (అనలిటిక్స్) పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మూడు, అయిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నప్పటికీ, పరీక్షలను నిర్వహించే తేదీలలో మార్పులు చేసినట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఆర్ఎస్‌తోనే భవిష్యత్తు...

దౌల్తాబాద్ ఇండాపూర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జడ్పీటీసీ, ఎంపీపీ

కొడంగల్, మే 3 : ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే తెలంగాణకు భవిష్యత్తు ఏర్పడుతుందని దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీపీ విజయ్‌కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం ఇండాపూర్‌లో మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండల పరిధిలో ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి కూలీలతో మాట్లాడామన్నారు. గతంలో కేసీఆర్ పాలనలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇంటి పెద్ద కొడుకులా తెలంగాణను ఆదుకొన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే అన్నింటా కరువును చవి చూస్తున్నామని, ఐదేండ్లు ఎలా బతకాలో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని, రైతుబంధు లేక కరెంటు కోతలతో వ్యవసాయం చేసుకోవడం ఇబ్బందిగా మారిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో చేయకుండా కారు గుర్తుకు ఓటు వేసి మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భీములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధికార ప్రతినిధి సంతోశ్‌కుమార్‌తో పాటు డైరెక్టర్ నర్సింహులు, వెంకటప్ప, బస్సప్ప, రాములు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి..

దేవులానాయక్‌తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

బొంరాస్‌పేట, మే 3 : ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నెహ్రూనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొట్టవానితండా, దేవులానాయక్ యక్తండా, పూర్యానాయక్‌తండాల్లో బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తండాల్లోని ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చేసిన మంచి పనుల గురించి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ పదేళ్లలో తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని నెహ్రూనాయక్ కోరారు. కార్యక్రమంలో బాలునాయక్, శంకర్ నాయక్, పూల్‌సింగ్, శ్రీను, సంతోష్, మోహన్ పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

కండ్లపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పూడూరు మే 3: దేశంలో మతతత్వ పార్టీ బీజేపీని చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కడ్మూర్ ఆనందం, పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం కండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ దేశంలో మతతత్వ రాజకీయం చేస్తున్నదని ఆ పార్టీని ఎవరూ నమ్మడంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ సతీశ్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఎ.పెంటయ్య, శ్రీశైలంగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, అబ్రహం, అబ్బాస్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించడమే లక్ష్యం.

ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్, పార్టీ నాయకులు

వికారాబాద్, మే 3 : దేశం అభివృద్ధి చెందకపోవడానికి బీజేపీ ప్రధాన కారణమని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ 24వ వార్డు శివాజీనగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ తక్కువ కాలంలోనే గ్యాస్, పెట్రోల్ డీజీల్ ధరలు పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్ల ధనాన్ని బయటకు తీస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. నిరుద్యోగులకు, రైతులకు ఎలాంటి మేలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్లు స్వాతి రాజ్‌కుమార్, చందర్‌నాయక్, గాయత్రీ లక్ష్మణ్, ప్రకాశ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చని కాంగ్రెస్

కొత్తపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

పూడూరు,మే 3: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేశ్ పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలం కొత్తపల్లి, బాకాపూర్ గ్రామాల్లో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కె.విశ్వేశ్వర్‌రెడ్డి మద్దతుగా పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్, ఎం.రవీందర్, ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.